*అలనాడు శ్రీరాముడు సీతకు శీలపరీక్ష పెడితే, యిప్పుడు రాఘవులు సీతాలును పరీక్ష చేశాడు. పరీక్ష పాతదే, ఫలితం మాత్రం సరికొత్తది! ఏమిటది?*

అలనాటి సీతాదేవి తన శీలం నిరూపించుకోడానికి అగ్నిప్రవేశం చేయాల్సివచ్చింది- అగ్నిదేవుడు అమాంతం చల్లబడిపోయాడు.

దేవతలు పూలవర్షం కురిపించారు. అగ్నిదేవుడు స్వయంగా సీతాదేవిని చేతులలో తీసుకొచ్చి 'ఆమె మహా పతివ్రత, పరాయి పురుషుని యింటవున్నా పవిత్రంగా వుంది' అంటూ రాముడికి అప్పగించాడు. అంతా సంతోషించారు. రాముడు సీతతో అయోధ్యవెళ్ళి కాపురం చేశాడు.

ఇది యుగాలనాటి గాథ! ఇన్ని యుగాల గడిచినా స్త్రీ శీలాన్ని పురుషుడు శంకిస్తూ వారిని చిత్రహింసలకి గురి చేస్తున్నారనడానికి ఆ గూడెంలో సీతాలుకి పెట్టిన శీల పరీక్షే సాక్ష్యం! ఆనాడు చితిపేర్చి చుట్టూ జనం దుఃఖితులై, విభ్రాంతులై, చూస్తూండగా సీతాదేవి అగ్ని ప్రవేశం చేసింది. ఈనాడు గూడెంలో జనం అంతా చుట్టూ మూగి చోద్యం చూస్తూండగా, కణకణ మండుతున్న బొగ్గుల కుంపటి తెచ్చి విసురుగా సీతాలు ముందుపెట్టి ఉద్రేకంతో ఊగిపోతూ అరిచాడు, రాఘవులు.

"కుంపట్లో సెయ్యెట్టి పమాణం సెయ్యే నంజా. నీకేం పాపం తెలీకపోతే. నీవేం తప్పు సెయ్యకపోతే నీ సెయ్యి కుంపట్లో ఎట్టినా కాలదే. ఆనాడు సీతమ్మోరు ఏకంగా సితిలో దుమికింది. ఆ తల్లి పతివత గనక నిప్పు సల్లారిపోనాది. సెయ్యెట్టు. ఎంత సత్తెం సెపుతూండవో ఆ దేముడే తేలత్తాడు. నీ బావతో నీకేటి సంబందం నేదని అందరి ఎదురుగా సెప్పి కుంపట్లో సెయ్యెట్టు. నీవే తప్పు చెయ్యకపోతే నీ సెయ్యి కాలదు. అదే సాచ్చం. నేనేం రాములోరిలా ఏకంగా సితిలో దుమకమన్నానేటి. సెయ్యెట్టమన్నాను. అంతే. ఏటలా గుడ్లగూబ నాగ సూత్తావు. మరేం సావవు. తప్పుడు పని సేత్తే సెయ్యి కాలద్ది అంతే" అంటూ గింజూకుంటున్న సీతాలు చెయ్యి గుప్పిట్లో బిగించి కుంపటి ముందుకు గుంజాడు రాఘవులు.

"నన్నొగ్గేయి మావా. నానే పాపం ఎరగను, సత్తె పమాణకంగా సెప్తుండాను నేను సీతమ్మోరిని కాను నిప్పులో సెయ్యెట్టినా కాలకపోవడానికి. నా సెయ్యి కాలిపోతాది, నన్నొగ్గు మావా.. ఏ పమాణం కావలిస్తే ఆ పమాణం సేత్తాను." సీతాలు గోలు గోలున ఏడుస్తూ, రాఘవులి యినుప పిడికిలినించి చెయ్యి గింజుకుంటూ, చుట్టూ చోద్యం చూస్తున్న అంత మంది జనంలో ఏ ఒకరైనా యీ ఆపత్తు నించి తనని రక్షించరా. రాఘవులి రాక్షసకృత్యం వారించరా అన్నట్టు అందరి వంక దీనంగా, ఆశగా చూసింది. ఏదో చూడబోయే విడ్డూరం. వింత చూడకుండా రాఘవుల్ని మందలించి ఆ అవకాశం పోగొట్టుకోడం యిష్టంలేక అంతా మొహాలుతిప్పుకున్నారు. కుంపట్లో చెయ్యి పెడితే సీతాలు చెయ్యి కాల్తుందా, లేదా? కాలితే సీతాలుకి నిజంగా బావతో తప్పుడు సంబంధం వున్నట్టు. కాలకపోతే సీతాలు నిజంగా నిరపరాధి. అది చూడాలని అందరూ మహా ఆరాటంగా, కుతూహలంగా యెదురు చూస్తున్నారు. "అప్పా నీవన్న సెప్పే, నేనేం పాపం యెరగనే" బావురుమంటూ పక్కింటి పద్దాలువంక దీనంగా చూసింది సీతాలు. "సింహాద్రన్నా ఆ బగవంతుడి సాచ్చిగా నాకేం తెలదన్న నా సెయ్యి కాలిపోతది రచ్చించన్న...." ఏ భగవంతుడూ దిగివచ్చి సీతాదేవిని రక్షించినట్లు తనని రక్షించడని తెల్సిన సీతాలు. కనీసం మానవత్వం వున్న ఏ ఒక్కడన్నా ఈ ఆపదనించి రక్షించరా అన్నట్టు దీనాతిదీనంగా చూసింది.

"ఒరేయ్ ఆడకూతురు ఏడత్తందిరా. నిప్పుల్లో సెయ్యెట్టితే కాలకపోడానికి అదేం సీతమ్మవారా- అది తప్పు సేస్తే నాలుగు తిట్టు. కొట్టు. అంతేగాని యిదేం పనిరా" అన్నాడు సింహాద్రి జాలిపడ్తూ.

"ఊరుకోయెసే నీకు తెల్దు. సివాట్ల చెప్పుదెబ్బల స్టేజి దాటిపోనాదిరా నానోరు నొప్పి. సెయ్యి నొప్పి. తప్పు అది తప్పు వప్పుకోదురా.... ఈ దెబ్బతో యిటో అటో తేలిపోవాల" రాఘవులు కోపంగా పంతంగా సీతాలుని కొప్పుపట్టి మరింత ముందుకు యీడ్చాడు. ఎంత గింజుకున్నా ఎంత ఏడ్చినా రాఘవుల్నించి తప్పించుకోలేనని, తనని ఎవరూ కాపాడరని అర్థం కాగానే మీట నొక్కినట్టు ఏడుపు ఆపేసింది సీతాలు. మొగుడి వంక తిరస్కారంగా, ఏహ్యంగా, కసిగా, చూస్తూ "సెయ్యేం ఖర్మ. సీతమ్మోరిలా చితి పేరిపించు. ఏకంగా మంటల్లో దుమికి సస్తా. నా పీడ, నీ పీడ యిరగడవుద్ది.... చచ్చనన్నా సుకపడ్త.... ఊ ఎల్లు సితిపేర్చు.... నీ చేతిలో రోజూ సావు దెబ్బలకంటే యీ సావు నయం. నేను మరో సీతమ్మోరినయిపోతాను. నీతో కాపురంకంటె ఏ సావన్నా నయం. చావుంటే సితిపేర్చు." ఎగిసి పడ్తున్న గుండెలతో తీక్షణంగా చూస్తూ సవాల్ చేసింది, అసలే తాగిన మత్తులోవున్న రాఘవునికి ఆ సవాల్‌తో తిక్కరేగింది. "సీతమ్మోరి వయిపోతావులే గుడిసేటి నంజా. ఆ అమ్మోరి పేరెత్తే హక్కు నీ

రక్కసిలా జడలు విరబోసుకున్న
ఊడలమర్రి
ఇంకా స్తపైకి ఎదుగు
ఆకాశం నీ హస్తగతమౌతుంది.

ప్రతి ఉదయం నీ నీడలో
ప్రాణం పోసుకున్న జీవులు
మరో సంధ్య చూడలేక
మరణం పాలవుతున్నాయి.

ఆ జీవుల ఊపిరితో
అలా పెరుగుతున్న నీవు
వాటి దీర్ఘ నిశ్వాసల
వహ్నికి బలికావాలి సుమా.

—చైనాపురము రాచప్ప

# శీలపరీక్ష

ఓ. కామేశ్వరి




కుందిటే. ముందు సెయ్యేట్టి ఆనక మాట్లాడు. నీ దొంగేసాలు నాకాడ కావు. యియ్యేల నిన్నొగ్గేది నేదు. ఈ దెబ్బతో నీకు మొగుడు నేనో. ఆడో. తేలిపోవాల" అంటూ క్రోధంగా చెయ్యి లాగి కుంపట్లో పెటాడు. కెవ్వుమంది సీతాలు. శక్తి అంతా కూడగట్టుకుని రాఘవుల్ని ఒక్క తోపుతోసి, మెరుపులా గుడిసె బయటికి పరుగెత్తింది. వెనక్కి పడ్డ రాఘవులు ఒక్క ఉదుటన లేచి" ఎక్కడికి పోతావే నంజా" అంటూ నాలు గడుగులు పరిగెత్తి సీతాలు జుట్టు పట్టుకు లాక్కొచ్చి నడుం వంచి నాలుగు గుద్దులు గుద్ది కాలితో కుమ్మాడు శక్తి కొద్ది. చూస్తున్న అంత మందిలో ఏ ఒక్కరూ నోరు మెదపలేదు. వాళ్ళిద్దరూ మొగుడు పెళ్లాలు. పెళ్ళాన్ని తిట్టి, కొట్టే హక్కు మొగుడికుందన్నట్టు కలగచేసికోడానికి

# మజిలీ

ఒకప్పుడు ప్రేమ సుఖమనే
తూకపురాయిని
త్రాసులో తరుచు మార్చడం తెలుసు
ఇప్పుడు నీడలో పువ్వులాగ
కనిపించీ కనిపించకుండా
ఎక్కడో హృదయాంతరాళంలో కదిలే
కలలాగ
ఒక్కటి మాత్రం తెలుసు
రెండు పక్క పక్క క్షణాలమధ్య
చిక్కుకుని విశీర్ణం కావడం సాధ్యంకాదు-
అది విప్పే చిక్కుల దారులు
కొత్త సెలల్ని కొత్త కలల్ని పొదుగుతాయి
ప్రతి కలకీ కొత్త అనుభూతిని పేర్చుకుని
విప్పే ప్రతిక్షణం కొత్త అనుభూతిని
తీర్చుకుని
ప్రేమ యిప్పుడు తూకపురాయి కాదు
జీవితంలో సాయంకాలం ప్రారంభం కాక
ముందు
నిర్దుష్టంగా విలువ తెలిసిన అందమయిన
మజిలీ —

—గొల్లపూడి మారుతీరావు

మనం ఎవరం అన్నట్టు తమాషా చూస్తూ నిలబడ్డారు- కొందరు కాస్త జాలిగుండె కలవాళ్ళు అయ్యో పాపం అన్పించినా ఏం అంటే ఏం తప్పో మన కెందుకన్నట్టూరుకున్నారు. సీతాలు ఏదో చేసి వుంటుంది లేకపోతే ఆ మొగుడికంత కోపం ఎందుకొస్తుంది. ఏం జరుగు తుందోనని మరికొందరు నిర్లిప్తంగా వుండిపోయారు. ఆఖరికి ఓ ముసలాడు ముందుకొచ్చి "ఒరేయ్ రాఘవులూ వది లేయరా. ఆడకూతురు చచ్చిపోగలదు. అది సచ్చిందంటే పోలీసోళ్ళు నిన్నట్టు కెళ్ళి జైల్లో తోయగలరు. నీకిటం నేక పోతే ఏలుకోడం మానేయ్- అంతేగాని దాన్నిట్లా నిప్పుల్లో సెయ్యెట్టమనడానికి నీకేం హక్కుందిరా" అన్నాడు మంద లిస్తూ. కొందరు అవునన్నట్లు తలలాడిం చారు. మరికొందరు చూస్తామనుకున్న వింత చూడవేమోనని పించి ఆరాటంగా రాఘవులు ఏం అంటాడోనని చూశారు.


"ఎల్లుండేస్.... దాన్ని సంపుతే జైలు కెల్లాలని తెల్దేటి. అందుకే సెయ్యెట్ట మన్నాను నేకపోతే ఏకంగా సితి పేర్చే వాడిని."


"వరేయ్ పాపం అది గోలెత్తుందిరా ఏ పాపం తెలదని. ఆ బావని పిలిపించి పంచాయితి ఎట్టించు. యిదేం పనిరా...." ముసలాడు సర్దిచెపుతున్నాడు తనకిసపోర్టు తగ్గిపోతోందని గుర్తించేసరికి రాఘవులికి తిక్కరేగింది. "ఏయ్ ముసలీ, నోరుమూసుకు పో.... నా పెళ్ళాం నాయిష్టం .... సెప్పడానికి మీరంతా ఎవళ్ళు పొండెహె ఈ రోజుతో దీని సంగతి తేలిపోవాల...." అందర్నీ ఒక కసురు కసిరి సీతాలు చెయ్యి లాగి కుంపట్లో నొక్కిపట్టాడు. సీతాలు భయంకరంగా అరచింది. గింజుకుంటున్నా చెయ్యి బలంగా నొక్కిపట్టాడు— కెవ్వు కెవ్వుమని అరవసాగింది. నిప్పుల్లో పెట్టిన చెయ్యి ముందు నల్లగా వంకాయ కమిలినట్టు కమిలిపోయింది. అప్ప టికే బాధ భరించలేని సీతాలు తెలివితప్పి కుప్పకూలిపోయింది" అరేయ్.... నీవు మడిసివి కావురా రాక్షసుడివిరా. దాన్ని వగ్గుతావా. పోలీసోళ్ళని పిలవ మన్నావా.

> పసుపుపచ్చ భగవంతునికి యిష్ట మైన రంగు.
>
> —వాన్ గో
>
> మేఘాలు నలుపైనా కురిసిన వాన తెలుపే.
>
> —ఆఫ్‌గనీస్ సామెత

ముసలాడు రాఘవులిమీద కలియపడి సీతాలుచెయ్యి కుంపట్లోంచి లాగేశాడు. అంతవరకు ఏదో వింత చూద్దా మను కున్న అందరూ సీతాలు కేకలకి చలించి పోయారు. ఆచెయ్యిచూసి దడిసిపోయారు. అందరూ ఒక్కుమ్మడిగా రాఘవుల్ని దుయ్యబడ్తూ తిట్టడం ఆరంభించారు.... "అయ్యయ్యొ ... సెయ్యిసూడు కుమ్ములో పెటిన వంకాయలా ఎలా మాడిపోయిందో నీళ్ళట్టుకొచ్చి మొహంమీద జల్లండిరా. "వీడి జిమ్మడ. వీడి అను మానం మండిపోనూ ఎంతయితే మాత్రం సెయ్యి కాలుస్తాడా, మడిసా రాచ్చసుడా తన్నండిరా ఎదవని" వెగెల్లి పోలీసుల నట్టుకు రండిరా" అంతా తలో మాట అంటూ గలాభాగా అరుస్తూ సీతాలుమీద సానుభూతి కురిపిస్తూ మాట్లాడుతున్న అందరి దృష్టి సీతాలు చెయ్యిమీదే వుంది. అప్పటికి చెయ్యి బొబ్బలెక్కి నల్లగా మాడిన చెయ్యి వికృతంగా మారింది. ఎవరో పరుగెత్తి నీరు తెచ్చి మొహాన చల్లారు. మరెవరో యింత కొబ్బరినూనె తెచ్చి చేతికి రాశారు.

అందరూ తనమీదకి ఎదురుతిరగడంతో రాఘవులు కాస్త తగాడు. సీతాలు కాలిన చెయ్యి చూశాక నాడి తాగిన మత్తు సగం తగ్గింది. అయినా అందరిముందు తగ్గి పోవడం యిష్టంలేక సమర్థించుకుంటూ.... "సూడండిరా దాని సెయ్యి చూడండి ఎలా కాలిపోనాదో, అది తప్పు సెయ్యబట్టే కాలి పోనాది. యింకేం సాచ్చంకావాలి" అన్నాడు. "నోర్మూయ్ తాగుబోతు నంజి కొడకా, కుంపట్లో సెయ్యెడితే కాలమా! సీతమ్మోరు నిప్పుల్లో దుమికిందని యిన్నాం- అది కత, నిజంగా జరిగిందో లేదో సూసొచ్చావురా ఎదవా. నిజమే అయితే ఆ అమ్మ అమ్మోరు- సీతాలు మామూలు మడిసి. సెయ్యి కాలితే తప్పుడు పని సేసినట్టా? ఇక్కడున్న ప్రతి ఆడ కూతురు సెయ్యి కుంపట్లో ఎట్టిచూడు కాల్తుందో లేదో! నీకీపాడు బుద్దెట్టా పుట్టిందిరా, నీకు దానిమీద అనుమానం అయితే. నలుగురి ముందూ దాంతో కాపురం చెయ్యనని యిడిసిపెట్టెయ్యాలి గాని, సెయ్యి కాలు






స్తావా...." ముసలాడు ఉద్రేకంగా అరిచాడు. అంతా ఒక్కుమ్మడిగా తలోమాట అన్నారు రాఘవులుకి అందరి ముందు దోషిలా నిలబడాల్సి వచ్చినందుకు కోపం ముంచుకొచ్చింది. "నీ వెవుడివిరా సెప్పడానికి, నా పెల్లాం కొట్టుకుంటా, కాల్చుకుంటా మీరంతా ఎవరెహె అడగడానికి" పౌరుషంగా అన్నాడు.

"ఎవరమా. మడుసులం. నీలా జంతువులంకాదు. నీ పెల్లాం అని సంపుకుంటా, కాల్చుకుంటాం అంటే పోలీసోళ్ళూరుకోరు. వుండు పోలీసోడిని ఆట్టకొస్తా. అడికాడ సెప్దుగాని ఈ కబురు. అరేఅప్పిగా పరిగెత్తియెల్లి పోలీసు స్టేషనుకాడ సెప్పిరా" ముసలాడు కోపంగా అన్నాడు.

"పోలీసోల్ల మాట తరువాత, ముందు దాని సంగతి సూడండిరా, చస్తదో ఏటో తెలివి రానేదు. బేగి డాక్టరుకాడికి తీసెకెళ్ళండిరా." ఓ ముసలమ్మ సీతాలు మొహంమీద మళ్ళీ నీళ్ళుజల్లుతూ అంది. సీతాలుకి తెలివిరాలేదు. ఎవరోవెళ్ళి గబగబ రిక్షా పిల్చుకు వచ్చారు. ఇద్దరు ముగ్గురుకల్సి సాయంపట్టి రిక్షాలో కూర్చోపెట్టారు. పక్కింటి పద్దాలు సీతాలుని పట్టుకు కూర్చుంది. చుట్టుజనం చేస్తున్న హడావిడి, పోలీసులని పిలుస్తాననడం, సీతాలుకి తెలివి రాకపోడం అవన్నీ భయపెట్టాయి రాఘవుల్ని. అప్పటికి తాగిన మత్తు పూర్తిగా దిగింది. తను చేసిన పనికి బెదరసాగాడు. "వీడి జిమ్మడ ఎంత పని సేసిండు. ఆడు మడిసా, రాక్షసుడా ఆదేం పాపం సేసిందని కాల్చుకు తింటున్నాడు. దానికి బావొకడుండటం పాపంలాగుంది. వీడి అనుమానం మండిపోనూ" అంటూ మెటికలు విరిచి తిట్టుకుంటూ ఎవరి దారిన వారు వెళ్ళారు.

నిజంగా సీతాలుకి బావొక డుండం దాని పాపమే. అదే దాని తప్పు. చిన్నప్పుడు తల్లీ తండ్రిలేని రాములు మామయింటి దగ్గర పెరగడం. చిన్నప్పటనించి ఒకచోట కల్సిమెల్సి వుండి ఒకరిమీద ఒకరికి అనురాగం, అభిమానం కల్గడమూ సీతాలు తప్పే చిన్నప్పటినించి నీ మొగుడు అంటూ యిరుగు పొరుగు హాస్యాలాడి ఆ చిన్న మనసులో బావపట్ల అనురాగం పెంచడమూ సీతాలు తప్పే. వయసుతో పాటు మమతలు పెరిగి ప్రేమ అంకురిస్తే ఇదీ సీతాలు తప్పే. తీరా మనసులు కలిసే నాటికి దిక్కుమొక్కులేని వోడికి పిల్లనిస్తానో అంటూ సీతాలుఅందం, వంపుసొంపు చూసి ముచ్చటపడి మూడొందలు యిచ్చి మనువాడడానికి సిద్ధపడ్డ రాఘవులుతో మనువు కుదిర్చాడు. సీతాలు తండ్రి తండ్రికి ఎదురు చెప్పే ధైర్యం సీతాలుకి లేదు. రాములు కంటె రాఘవులు డబ్బున్నవాడు. సీతాలు అదృష్టంకొద్దీ రాఘవులు దొరికాడంటే కాబోలనుకుంది. రాములుగాడు నాల్గు రూపాయలు సంపాదించలేని చవట, రాఘవులు ఏదో గవర్నమెంటు ఆఫీసులో చౌకీదారుగా రెండొందలు సంపాదిస్తున్నాడు. బంగారు చెవికమ్మలు. వెండిపట్టాలు, జరీచీర యిస్తానన్నాడు అంటూ సీతాలు అదృష్టాన్ని అంతా పొగుడుతుంటే కాబోసనుకుని సంబరపడింది. ఆ హడావిడిలో రాములు సంగతి పట్టించుకున్నవాళ్ళే లేరు. "సీతాలూ ఆ రాఘవుల్ని మనువాడతావా' మరి నా సంగ

దీపావళి శుభసందర్భమున
మా శుభాకాంక్షలు !



నాణ్యమైన
మడత మంచం
గుడ్డలు
తయారుచేయుట
మా ప్రత్యేకత

శ్రీ శ్రీనివాసా టెక్స్టైల్సు
పవరు పేట, ఏలూరు-2.

ఫోన్ : 790


ప్రొప్రయిటర్ :
మాజేటి లక్ష్మీనరసింహారావు

> పడినవాడికంటే పడిలేచేవాడు గొప్పవాడు. ఎందుకంటే వాడు గోతులు చూశాడు.
>
> —యంగ్
>
> కాలమనే సముద్ర తీరాన కట్టే దీపస్తంభాలే పుస్తకాలు.
>
> —ఇ. పి. విప్పల్

తేటే" అన్నాడు దీనంగా. సీతాలు జాలిగా "నాకేటితెల్సు బావా. అయ్య ఏటిసేస్తే అది సెయ్యాల్సిన దాన్ని" అంది కొంచెం బాధగా- "డబ్బు లేనివోడ్ని, దిక్కు-మొక్కు-లేనివోడ్ని అని గదా మీ అయ్య నీకు వేరే మనువు కుదిర్చాడు. ఆ రాఘవులు కంటె ఎక్కువ సంపాదిస్తా, ఒక్క సంవత్సరం ఆగే నా కోసం" అంటూ ప్రాధేయపడ్డాడు. మామ ఎంత డబ్బు మనిషో, ఎంత కర్కోటకుడో, డబ్బు లేని తనని యిన్నాళ్ళూ ఎంతలా పురుగులా హీనంగా చూశాడో అన్నీ తెల్సి నా సీతాలుని వదులుకోడం యిష్టంలేక ఆశగా అన్నాడు. "అయ్య ఒప్పుకుంటే సంవత్సరంయేటి, పది సంవత్సరాలన్నా ఆగుతాను. అయ్యకి సెప్పు" అంది సీతాలు. రాములు ధైర్యం కూడదీసుకుని అత్తతో చెప్పాడు మనసులోమాట. అత్త మావతో చెప్పింది. మావ పడీపడీ నవ్వాడు. "ఏటి యెయ్యి రూపాయిలు ఏడాదిలోగా సంపాదిస్తాడా. ఎయ్యిరూపాయిలు ఈడీ జన్మలో సంపాదిచ్చగలడా" అన్నాడు ఎగసెక్కెంగా "మావా, ఒక్క ఏడాది గడువియ్య. నేయెలాగో తెస్తా నా డబ్బు" అంటూ బతిమిలాడాడు. ఇరుగు పొరుగు జాలిపడి "పోనీ. అయినోడు. చిన్నప్పటినించి మనసు పెంచుకున్నది. ఆడికోసం ఏడాదాగరా" అంటూ రాముల్ని సమర్థించారు. అందరి ముందు ఏమనలేక తల వూపాడు మావ- రాములు అలా వెళ్ళగానే. వెంటనే రాఘవులు దగ్గర డబ్బు తీసుకుని సీతాలు మనువు చేసేశాడు. మాటతప్పినందుకు సీతాలు బాధపడి తండ్రితో దెబ్బలాడింది. రాములికి అన్యాయం సేస్తున్నారంటూ తల్లి కూతురు ఎంత మొరపెట్టుకున్నా వినలేదు తండ్రి. సురునెలలో రాఘవులు పెళ్ళాం అయింది సీతాలు.

రాఘవులు నిజానికి రాములుకన్నా అన్నివిధాలా మెరుగే. పాంటు, షర్టు వేసుకుని గిరజాల క్రాపుతో, మీసాలతో చేతికి రిసు వాచీతో వున్న రాఘవుల్ని చూసి అంతా సంతోషించారు. రాఘవులు సీతాలుని మొదట చాలా బాగా చూసుకునేవాడు. పూలు, గాజులు, సినిమా ఏదడిగినా కోరిక తీర్చేవాడు. మొగుడి దగ్గిర సుఖంగా వున్న సీతాలుకి రామునికి అన్యాయం జరిగిందన్న బాధ కొది రోజులలోనే మరిచిపోయింది

ఏడాది తిరిగేసరికి అన్నమాట ప్రకారం డబ్బు పట్టుకుని రాములు వచ్చేసరికి పొత్తిళ్ళలో పసిబిడ్డతో కన్పించిన సీతాలుని చూసి నిర్ఘాంతపోయాడు. బాధతో అతని మొహం నల్లబడింది. సీతాలుని పోగొట్టుకున్న అతనికి లోకం శూన్యంగా కన్పించింది. సీతాలు ఆ మొహం చూసేసరికి సిగ్గుపడింది. తల దించుకుంది, బావ పట్ల జాలితో ఆమె మనసు కరిగిపోయింది. రాములు పల్లెత్తు మాట ఎవరినీ అనలేదు. మాట తప్పావని మామని నిలేయలేదు.




మాట నిలబెటలేదని సీతాలుని నిష్ఠూరమాడలేదు. తన అదృష్టాన్ని నిందించుకుని తెచ్చిన డబ్బుతో సీతాలుకి చీర, చంటివాడికి బంగారు మురుగులు కొనిచ్చి నిశ్శబ్దంగా వెళ్ళిపోయాడు.

ఈ ఏడాదిలో రాములు ఓ లారీవాడి దగ్గిర క్లీనర్‌గా కుదిరి డ్రైవింగ్ నేర్చుకుని ఆ తరువాత టాక్సీ అద్దెకు తీసుకుని రాత్రింబగళ్ళు నిర్విరామంగా నడిపి ఒకపూట తిని తినక రూపాయి రూపాయి కూడబెట్టి వెయ్యిరూపాయిలుపోగుచేశాడు. ఈ ఏడాదిలో రాములు వేషం మారింది. పట్నం నాజూకు వచ్చింది, నీలం ప్యాంటు షర్టుతో, మంచి క్రాపుతో వున్న రాములిని చూసి మనసులో....ఏదో మూల తప్పు చేశానేమో నన్పించింది సీతాలుకి.

సీతాలుకి పురిటిలోచాలా జబ్బుచేసి, ఆ తరువాత మూడ్నెల్లు మంచం ఎక్కింది. ఆ తరువాత సీతాలు కాపురం వీధినపడింది. రాఘవులు కొత్త మోజులో పెళ్ళాన్ని బాగా చూసాడు. కాని సీతాలు వెంటనే నెల తప్పడం, ముందునించి వేవిళ్ళు కొన్నాళ్ళు ...రసం కొన్నాళ్ళు- మరి కొన్నాళ్ళు వంటికి నీరు- ఇలా కనేవరకు సంకటం. కన్నాక రోగంతో మంచం ఎక్కడంతో రాఘవులు పై తిరుగుళ్ళు ఆరంభించాడు. దానితోపాటు తాగుడు అలవాటయింది. శవాకారంతోవున్న సీతాలుని చూసి చీదరించుకోడం. చీటికి మాటికి తిట్టడం, యింట్లో ఖర్చుకి డబ్బీయక కాల్చుకు తినడం. సీతాలు ఏమన్నా అంటే చెయ్యి చేసుకోడం ఆరంభించాడు- పబ్లికుగా ఎవత్తెనో వుంచుకున్నాడు ఆ తరువాత

ఆ సమయంలో సీతాలు బావ రావడం సీతాలుకి కొడుక్కి అంత ఖర్చుపెట్టి బహుమతులివ్వడం, సీతాలు అమాయకంగా బావని పొగుడుతూ మెచ్చుకోడం రాఘవులు మనసులో అనుమాన బీజం నాటింది. ఆ తరువాత రాములు పట్నం నించి వారం పదిరోజులకు వచ్చినప్పుడల్లా పిల్లాడికి బిస్కట్లు, సీతాలుకి బలానికి మందులు, ఏవో పూలు, గాజులు, మిఠాయిలో ఏవోతెచ్చి ఓ గంట కూర్చుని మాట్లాడి సంతృప్తిపడి వెళ్ళేవాడు. సీతాలు అమాయకంగా అరమరికలు లేకుండా నవ్వుతూ మాట్లాడేది. రాముల్ని చూసి రాఘవులు మొహం గంటపెట్టుకునేవాడు. పలకరించేవాడు కాదు. అది గుర్తించిన రాములు చిన్నబుచ్చుకుని రాఘవులు ఇంట్లోలేని సమయాల్లో వచ్చి వెళ్ళేవాడు. అది తెల్సి రాఘవులు మరింత మండిపడేవాడు. మొదటే ఎత్తిపొడుపులు,

ఆ తరువాత యిద్దరిని కలిపి తిట్టడం. వాడితో ఆ నవ్వులేమిటి ఆడు నీ రంకు మొగుడా. నీకోసం అంత ఖర్చెట్టి- లేకపోతే ఎందుకు తెస్తాడు అంటూ అనుమానంతో నానా రకాల నిందలు వేసి రాచ్చుకు తినడం ఆరంభించాడు. సీతాలు ఏ పాపం తెలీదని నెత్తి మొత్తుకునేది— ఏడ్చేది— అమాయకంగా అనురాగంతో యింటికి వచ్చే బావని రావద్దనలేక మొగుడికి చెప్పలేక, యిద్దరిమధ్య నలిగి బాధపడేది. రాములు యింటికి వస్తే హడలుగా వుండేది. ఆ రోజు మరింత కసిగా తన్నేశాడు రాఘవులు. సీతాలు ఏడుస్తున్న కొద్దీ ఆమెను మరింత హింసించి ఆనందించే పైశాచిక ప్రవృత్తి చోటుచేసుకుంది రాఘవులులో. ఆఖరికి రాఘవులు బాధపడలేక సీతాలు బావతో వున్న సంగతి చెప్పింది. రాములు నిర్ఘాంతపోయాడు. తనకీ ఆలోచన రానందుకు నొచ్చుకున్నాడు. తన వల్ల సీతాలు పడ్డ బాధకి జాలిపడ్డాడు. యిక మీదట రానని సీతాలుని ఓదార్చాడు. అన్నమాట ప్రకారం పది రోజులుగా రాములు రాలేదు

సీతాలు రాఘవులి చేతిలో బాధపడడం. యింటి ఖర్చుకన్నా డబ్బివ్వక కాల్చుకు తింటున్నాడన్నది విన్న రాములు ఆ రోజు ఎవరో టాక్సీవాడు యీ వూరు వెళ్తుంటే సీతాలు కివ్వమని యిరవై రూపాయలు, పళ్ళు బిస్కెట్లు పంపాడు. ఆ టాక్సీవాడు సీతాలుకి అన్నీ యిచ్చి వెళ్ళిపోతుంటే అటునుంచి వస్తున్న రాఘవులు కంట ఆ టాక్సీ పడింది. ఆ మటి రోడ్డున యింత దుమ్ము రేపుకు వెళుతున్న టాక్సీలో వున్నది రాములే ననుకున్నాడు. దానికి తోడు రాఘవులు యింటికి రాగానే సీతాలు గాబరాగా డబ్బు,పళ్లు దాచడం కంటబడింది. తనువద్దన్నా తన కళ్ళు కప్పి చాటుగా సీతాలు రాములుతో కులుకుతోందని ఉక్రోషంతో సీతాలుని శక్తికొలది బాదాడు. అసలే తాగిన మత్తులోవున్న రాఘవులు సీతాలు గోడు. సీతాలు ప్రమాణాలు ఏవీ నమ్మలేదు- ఆ గోలకి చుట్టూ జనం పోగయ్యారు. రాఘవులుకి ఉద్రేకం కట్టలు తెంచుకుంది. ఏం చేసి సీతాలుని శిక్షించాలో అర్థం కాలేదు. కణకణ మండి వున్న బొగ్గుల కుంపటి చూడగానే సీతాలుని నలుగు రెదుట నిలబెట్టి నిజం చెప్పించడానికి యిదే మందని, చెయ్యి కాలితే ఓర్చుకోలేక నిజం చెప్తుందని. లేదంటే శాస్తి జరుగుతుందన్న పైశాచిక ఆలోచన చోటు చేసుకుంది. మానవత్వం మరిచి రాక్షసుడు అయిన రాఘవులు పశుత్వానికి. అమానుషానికి అది పరాకాష్ఠ అయింది.

* * *

ఆస్పత్రిలో డ్యూటీ డాక్టరు కమల సీతాలు చెయ్యిచూసి ఏ వంట చేస్తుంటేనో కాలి వుంటుందని. "ఎలా కాలింది" అంది యథాలాపంగా. సీతాలుకి తెలివి తెప్పించే ప్రయత్నం చేస్తూ.

మా ఖాతాదార్లకు, శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు!




● తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్ అంతటా స్టాకిస్టులు కావలెను.

● తమిళనాడుకు డిస్ట్రిబ్యూటర్లు : మెస్సర్స్ లలితా ఏజన్సీస్, 1-నార్త్‌బోగ్ రోడ్, టి. నగర్, మద్రాసు-17.

రామ కృష్ణా మిషన్ దగ్గర అక్కయ్య కూతురు రాధతో ఐస్‌క్రీమ్ తింటూ
ఆమె పాల బుగ్గలు సొట్టలుపడేలా నవ్వుతూ, తుళ్ళుతూ, నవ్విస్తూంటే
బజాజ్ స్కూటర్ భీమిలీ రోడ్డుపై అరవై స్పీడులో ష్మూత్‌గా పోతూంటే
పిలియన్ రైడరుగా మామయ్యగారి లీల ఊపిరి సలప నివ్వక పెనవేస్తే
"జగదాంబలో ఎయిర్ పోర్టుకి వస్తారా?" అని క్లాస్ మేట్ హేమ అడిగినప్పుడు.
"ష్యూర్" అని ఆ అనుభూతి ఫీలవుతుంటే
ప్రభాకర్ బౌలింగులో ఆరు బంతుల్నీ అన్ని మూలలా స్టేడియం చుట్టూ కొట్టి
అపర సోబర్సులా నిలబడ్డప్పుడు అందరూ చైర్ చేసి ఆకాశాని కెత్తేస్తే
యూనివర్సిటీ గోల్డు మెడలు, స్టేట్సు స్కాలర్‌షిప్ వొకేసారి వస్తే
లీల, రాధ, హేమ, ఎవర్ని కావాలో యెంచుకో అన్నట్టు చూపులతో ప్రశ్నిస్తూంటే
అబ్బా.... నల్లి కాబోలు యెంత గట్టిగా కొరికింది
ఇదేమిటి యింత పొంతనలేని కాస్ట్లీ డ్రీమ్ వచ్చింది?
హుఁ పడుకో నీ బతుక్కి అంత అదృష్టమా!
అని మూలిగింది ఎల్‌డిసి సుబ్బారావు మనస్సు.

—డి. ఎల్. ఎన్. శాస్త్రి

"కుంపట్లో సెయ్యెట్టి కాల్చేసినాడండి—అమ్మగోరూ-" అంది పద్దాలు.

"ఎవరూ?" అంది తెల్లబోతూ డాక్టర్.

"ఇంకెవురమ్మగోరూ.... దాని మొగుడండి, గింజుకుంటున్నా యినకుండా కుంపట్లో సెయ్యి అదిమిపెట్టినాడండి...." డాక్టరు నిర్ఘాంతపోయి "ఎందుకు?" అనగల్గింది.


"ఆ తాగుబోతెదవకి పెళ్ళాంమీద అనుమానమండి- దానికి దానిబావతో రంకుగట్టి అనుమానంతో కాల్చుకు తిన్నాడండి ఆఖరికియాళ తాగొచ్చి నీవు సత్తెం సెప్పకుండావోదా యీ రోజు తేలిపోవాల. సీతమ్మ వోరు పతివత గనక చితిలో దుమికినా ఏంకాలేదు-అలా నీవు నివ్వుల్లో సెయ్యెట్టి పమాణం సెయ్య.... అంటూ కుంపట్లో సెయ్యెట్టేసినాడండి...." పద్దాలు అంది. డాక్టరు కమల కళ్ళెర్రబడ్డాయి. "అమానుషం" అంది తీవ్రంగా. ఎవరా రాక్షసుడు—యింత రాక్షసత్వమా—అనుమానంతో యింత ఘాతుకానికి తలపడ్డానికి నివ్వుల్లో చెయ్యి పెట్టి పవిత్రత నిరూపించుకోవాలా...." ఉద్రేకంతో ఊగిపోయింది డాక్టరు. పద్దాలుని పూర్తి వివరాలు అడిగింది. సీతాలుకి ఈలోగా తెలివి వచ్చి బాధ భరించలేక గోలుగోలున ఏడుస్తుంటే డాక్టరు మరింత కరిగిపోయింది. "నానే పాపం ఎరగనమ్మగోరు. నా సెయి నివ్వులోఎట్టి కాల్చినాడు. నేనింక ఆడితో బతకలేనమ్మగోరు. యీబాధ నేభరించలేను. నన్ను సంపేయి డాక్టరమ్మా-" అంటూ దయనీయంగా ఏడ్చింది. సీతాలు చెయ్యి డ్రస్ చేసి మార్ఫియా యింజక్షనిచ్చింది. సీతాలుని మరిన్ని వివరాలు అడిగి తెల్సుకుంది. "పెళ్ళాం అయినంత మాత్రాన యిలా హింసించడానికి వాడికేం అధికారం వుంది. కాల్చడానికి. చంపడానికి హక్కుందనుకున్నాడా? వుండు వాడిని పోలీసులకి పట్టిస్తాను. వాడి పని తేలుస్తాను క్రిమినల్ కేసు పెట్టిస్తాను." అంటూ కోపం పట్టలేక అప్పటి కప్పుడు పోలీసులకి ఫోను చేసి యిన్‌స్పెక్టరుతో మాట్లాడి కేసు ఫైలు చేసింది. ఇలాంటి వాళ్ళని వదలకూడదు- వాడికి బుద్ధిరావాలి." అంది కోపంగా కమల. మరో రెండు గంటల తర్వాత పోలీసులు రాఘవుల్ని అరెస్ట్‌చేసి తీసికెళ్ళారు.

ఇంటికెళ్ళబోయేముందు డాక్టరు కమల తన లాయరు ఫ్రెండు అనసూయ యింటికి వెళ్ళింది.... "ఊరక రారు మహాత్ములు. ఏదో పెద్ద విశేషమే వుండాలి. ఏమిటది?" కేసుల కాగితాల మధ్యనించి తలెత్తి స్నేహితురాలిని సాదరంగా ఆహ్వానించింది అనసూయ నవ్వుతూ. "ఆ- నిజంగా విశేషమే.... యీ కలియుగంలో కూడా ఆ నాడు సీతాదేవికి శీల పరీక్షకి చితిపేర్చినట్టు - ఒక భర్త భార్య చెయ్యి నిప్పుల్లో పెట్టి శీల పరీక్ష చేశాడు- ఇది నమ్మతావా?" ఉద్రేకంగా అంది కమల. అనసూయ ఒక్క క్షణం ఆశ్చర్యపోయి. "కూల్ డౌన్ మైడియర్. ముందు కూర్చో కాస కాఫీ గట్రా తాగాక స్థిమితంగా చెప్పు." అంది నవ్వి.

"నమ్మవా నామాట, ఉద్రేకమా? ఆ అమాయకురాలిని, పట్టుమని యిరవై ఏళ్ళులేని ఆ పిల్లనిచూస్తే- ఆ మొగుడు రాస్కెల్‌ని చావ తన్నాలనిపించింది.... యిలాంటి అమానుషం ఎక్కడన్నా విన్నావా?"

"ఓ.... బోలెడన్ని కేసులు చూశాను. పెళ్ళాంమీద అనుమానంతో రంకులు గట్టి కత్తితో ముక్కలు తరిగినవాళ్ళు, కిరసనాయిలు పోసి నిప్పంటించినవాళ్ళు, విషంపెట్టి, నూతిలోతోసి, అత్తా మొగుడు కలిసి చిత్రహింసలుపెట్టి.... అడక్కు రక





రకాల పైశాచిక కృత్యాలు చేసినవాళ్ళని బోలెడుమందిని చూశాను, విన్నాను, చదివాను...."

"అదంతా సరే, ఈ వెధవ- పెళ్ళానికి శీలపరీక్ష పెట్టాడే- దొంగ రాస్కెల్.... పెళ్లాంగనక పతివ్రత అయితే నిప్పుల్లో చెయ్యిపెట్టినా కాలదంటూ బలవంతంగా కుంపట్లో చెయ్యిపెట్టి కాల్చాడు, ఆనాడు సీతాదేవి పవిత్రురాలు గనక మంటల్లో దుమికినా ఏం కాలలేదని పైగా నీతులు చెప్పాడట—రామాయణం నించి వాడికి నచ్చిన పాయింటిదన్నమాట—ఆ వెధవని క్రిమినల్ కేసుమీద జైల్లో తోయించాలి, ఇలాంటి వెధవలకి బాగా బుద్ధి చెప్పాలి. అనూ, నీవు యీ కేసు తీసుకోవాలి— నీ ఫీజు నేనిస్తాను— ఈ యుగంలో కూడా పెళ్ళాన్నిలా అనుమానంతో కాల్చుకుతినే మగాళ్ళకి ఈ కేసు పాఠం కావాలి. లాయరుగా నీ ప్రతిభ చూపించు, ఖర్చులు నావి—నిజంగా ఆ పిల్లని చూసి చలించి పోయానే ఏమయినాసరే ఆ పిల్లకి న్యాయం జరగాలి ఎంత ఖర్చయినా ఫరవాలేదు. బోలెడు సంపాదిస్తున్నాను. ఆ డబ్బుతో ఏ కొంచెమైనా ఒక ఆడదానికి న్యాయం జరగడానికి ఖర్చు పెట్టడంకంటె సంతోషం ఏముంటుంది. అంచేత ఆ కేసు నీకు అప్పగిస్తున్నాను. ఆఖర్న బిల్లు పంపించు" అంది డాక్టరు కమల. "ఏడిశావు, డబ్బిస్తావా నాకు. ఒసేయ్ నేనూ ఆడదాన్నే- ఒక ఆడదానికి జరిగిన అన్యాయాన్ని ఎదుర్కోడానికి నీవు నాకేం ఫీజు యివ్వక్కర లేదు. ఈ అన్యాయాన్ని రూపుమాపడానికి చేయూతనివ్వవలసిన బాధ్యత కొంత నా మీదా వుంది. డోన్ట్ వర్రీ. ఐ విల్ టేకప్ దిస్ కేస్, వాడి భరతం పడతాను, ఆ వివరాలన్నీ చెప్పు"

అంది కుతూహలంగా అనసూయ- పద్దాలు, సీతాలు ద్వారా సేకరించిన సమాచారం అంతా చెప్పింది కమల. పాయింట్సు నోట్ చేసుకుంది అనసూయ. కమల ఆవేశం ఆమెకి అర్థమయింది.

స్త్రీలకి జరిగే అన్యాయాలు చూసి ఆమె సహించలేదు. ఆ అన్యాయాలని ఎదిరించడానికి చాతనయినంత కృషి చేస్తుంది - అనసూయకి కేసు అప్పగించితే యింక నిశ్చింతగా వుండవచ్చని కమలకి తెలుసు.

* * *

ఆ రోజు సీతాలు కేసు కోర్టులో హియరింగ్‌కి వచ్చింది. అనసూయ ఆ రోజు విజృంభించింది కోర్టులో.... "యువర్ ఆనర్- నా క్లయింట్ సీతాలు ఈ దేశంలో ఆడదానిగా పుట్టినందుకు అనుభవించిన శిక్ష ఏమిటో విన్నారు. కళ్ళారా చూశారు. అమానుషంగా నిప్పులో పెట్టి చెయ్యి కాల్చడం మానవత్వం వున్నవాళ్లు చెయ్యాల్సిన పనికాదు. యువర్ ఆనర్, యుగయుగాలుగా, తరతరాలుగా పురుషుడు స్త్రీ శీలాన్ని శంకించి ఆమెని చిత్రహింసలకి గురిచెయ్యడం గురించి ఎన్నెన్నో కథలు విన్నాం. ఈ విషయంలో తరతరాలుగా స్త్రీకి అన్యాయం జరుగుతూనే వుంది. చర్విత చరణం అన్నట్టు ఎన్ని యుగాలు గడిచినా, మనం ఎంత పురోగమించినా పురుషుడు మాత్రం స్త్రీ శీలానికి అతి ప్రాముఖ్యత యిచ్చి ఆమె శీలాన్ని, పతివ్రతని శంకిస్తూ చిత్రహింసలకి గురి చేస్తూనే వున్నాడు.

అసలు ఈ శీలం అంటే ఏమిటి? స్త్రీ శీలానికింత ప్రాముఖ్యత ఎందుకు, ఎవరు ఎప్పుడు యీ యడం ఆరంభించారు. పురాణకాలం నుంచి స్త్రీ శీలానికి అతి

దీపావళి శుభాకాంక్షలతో

సౌత్ ఇండియా రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ ప్రైవేట్ లిమిటెడ్


సిరినగర్,

విజయవాడ-7.

విలువ యిచ్చి స్త్రీకి అన్ని సంపదలను మించినది శీలసంపదని. ప్రాణంకన్న మానం గొప్పదని. స్త్రీ ఎట్టి పరిస్థితిలోనూ పవిత్రత పోగొట్టుకొనరాదని. అలా శీలం కోల్పోయిన స్త్రీ రౌరవాది నరకంలో పడుతుందని, స్త్రీ పతిని భక్తితో కొల్చి పవిత్రంగా వుంటే ఆమెకి ఉత్తమ లోకం సంప్రాప్తమవుతుందని ఎన్నెన్నో పురాణాలలో చెప్పారు. సీత, సావిత్రి, అనసూయ మొదలైన పతివ్రతల కథలు చదివాం. రామాయణంలో పరపురుషుని యింట వున్నందుకు సీతాదేవి తన పవిత్రతని నిరూపించుకోడానికి అగ్నిప్రవేశం చెయ్యాల్సివచ్చింది. సీతాదేవి స్త్రీలకి ఆదర్శమూర్తి అన్నట్టు నిరూపించడానికి ప్రయత్నించబడింది.

శీలం ఒక్క స్త్రీకేగాని పురుషునికి అవసరం లేదా? పురుషుడు భోగలాలసత్వంతో ఎంతమంది స్త్రీల పొందుకోరినా తప్పులేదా? అపవిత్రత అతనికి అంటదా? పురుషుడు ఎంతమంది స్త్రీలని పొందినా లేని తప్పు- స్త్రీ కళ్ళెత్తి పరాయి పురుషుని చూస్తేనే ఘోరాపరాధం ఎలా అయింది? పురుషునికైనా శీలం కావాలని ఏ పురాణేతిహాసాలలో ఎందుకు చెప్పలేదు? ఒక్క రామాయణంలో రాముడు మినహా మిగతా పురాణ పురుషులంతా అనేకమంది స్త్రీల పొందు కోరి సుఖించినట్టు చూపారు. దేవేంద్రాది మహా మహులంతా పబ్లిగ్గా రంభా ఊర్వశుల పొందుతో సుఖించారు. భర్త వేశ్య పొందుకోరితే భార్య రోగిష్టి భర్తని స్వయంగా మోసుకుని ఆ వేశ్య దగ్గరికి తీసకెళ్ళింది. అదే సీతాదేవి కేవలం పరాయి పురుషుని యింట వున్నందుకే అగ్నిప్రవేశం చేయాల్సి వచ్చింది. దీన్ని బట్టి మనకు తెలుస్తున్నదేమిటి? పురాణ కాలం నించి నేటి వరకు స్త్రీల పట్ల పక్షపాత వైఖరి కన్పరిచి స్త్రీల కొక్కరికే శీల పరిమితి పెట్టి, అనేక విధాల ఆంక్షలుపెట్టి గిరిగీసి, ఆమెని బంధించారు. ఆ గిరి దాటిన వారిని పురుషులు అమానుషంగా చిత్రహింసలకి గురి చేశారు; పురుషుని మనసు చలించి ప్రలోభంతో మరో స్త్రీ పొందు కోరడం–నేరం, దోషం కాకపోతే స్త్రీకూడా మానవ మాత్రురాలేకనుక ఆమె మనసు ఏబలహీన క్షణాలలోనో చలించి మరో పురుషుని పొందుతో ఆనందిస్తే అది ఘోరాపరాధం ఎలా అయింది? స్త్రీకో న్యాయం, పురుషునికో న్యాయమా?

యువర్ ఆనర్.... ఇదంతా నేను మన పురాణాలని నిందించడానికి విమర్శించడం లేదు. ఆ పురాణాలు, ఇతిహాసాల కాలం నించి ఆ విధంగా స్త్రీ శీలానికి అంత ప్రాముఖ్యం యివ్వడానికి ఒక్కటే కారణం కన్పిస్తుంది. ప్రకృతే స్త్రీ పట్ల పక్షపాతం వహించింది. స్త్రీ శీలం కాపాడుకోకపోతే మాతృత్వం ఆమెకి ఒక శాపమయి నలుగురిలో ఆమెని దోషిగా నిలబెడ్తుంది- అక్రమ సంతానానికి సంఘంలో స్థానం వుండదు. ఆ కారణంగా స్త్రీ శీలం కాపాడుకోవాల్సి వుంది. స్త్రీ కట్టు తప్పి ప్రవర్తిస్తే నష్టపోయేది. ఆమే కనక యీ విధంగా కట్టడి చెయ్యడానికి యీ పతివ్రతల కథలు యీ నీతి సూత్రాలు- తయారు చేసి వుండవచ్చు. తప్పు పని చేస్తే పాపభీతి వుండడంకోసం ఏ లోకంలోనో ఏదో శిక్ష వుందని నమ్మించడానికి యీ పురాణ పతివ్రతల కథలు తయారుచేశారు. పురాణ కథలలో పదేపదే స్త్రీ శీలానికి పవిత్రతకి ప్రాముఖ్యం యిచ్చి యుగయుగాలుగా తరతరాలుగా ప్రాణం కన్న మానం గొప్పదన్న భావం స్త్రీ మనసులో కల్గించారు—స్త్రీ విచ్చల విడిగా తిరిగితే వివాహవ్యవస్థ దెబ్బతింటుంది- వివాహ వ్యవస్థ లేనిదే కుటుంబ వ్యవస్థ లేదు. కుటుంబ వ్యవస్థలేనిదే సంఘం లేదు— యీ కారణాల వల్ల స్త్రీకి శీలం ముఖ్యం అని వుండవచ్చు. యీ విషయంలో నాకేం పేచీలేదు. నేను అనేదల్లా శీలం స్త్రీకయినా పురుషుని కయినా ముఖ్యమైనదే. చేసిన తప్పు పురుషుని మీద ముద్రపడినంత మాత్రాన పురుషునికి శీలం అక్కర లేదనడం సబబా! భార్య పవిత్రంగా వుండాలని పురుషుడు కోరుకున్నట్టే భర్త పవిత్రంగా వుండాలని కోరుకోరాదా? భార్య కట్టడి తప్పి విచ్చల విడిగా ప్రవర్తిస్తే దెబ్బతినే వివాహ వ్యవస్థ పురుషుడు యథేచ్ఛగా పదిమందిలో తిరిగినపుడు వివాహ వ్యవస్థ దెబ్బతినదా? భార్యని అనుమానంతో నిలేసి హింసించే హక్కు పురుషునికున్నప్పుడు భర్త దారి తప్పితే భార్య అతన్ని శిక్షించే హక్కు సమాజం స్త్రీకి ఎందుకివ్వలేదు? ఈ పురాణాలన్నీ పురుషులు రాసినవికనక పురుషునికో నీతి, స్త్రీకో నీతి రాశారు...." కోర్టులో చప్పట్లు మారుమోగాయి. లాయర్లు, జడ్జిగారు ఆమె వాదనని మెచ్చుకుంటున్నట్టు తల ఆడించారు. ఆ ప్రోత్సాహంతో అనసూయ మరింత ఉద్రేకంగా "యువర్ ఆనర్- యీ సీతాలు భర్త తాగుబోతు, వ్యభిచారి అయినా భార్యమాత్రం పవిత్రంగా వుండాలని కోరుతున్నాడు. తను పబ్లిక్‌గా మరో స్త్రీనివుంచుకున్న భార్య కేవలం ఆమె బావతో మాట్లాడినంత మాత్రాన అనుమానించి, ఆమె పవిత్రతని శంకించి ఎన్నో రోజులుగా ఆమెని చిత్రహింసలకి గురి చేస్తున్నాడు. భర్త తనని నిలేసినట్లు భర్త పవిత్రుడు కాడని తెల్సినా సీతాలు అతన్ని నిలేసే హక్కు ఆమెకి మన సమాజం ఎందుకివ్వలేదు. తన పుట్టింటి తరపు వ్యక్తి వస్తే స్వతంత్రంగా అతనితో మాట్లాడే హక్కు, స్వాతంత్ర్యం



ఓ స్త్రీకి లేదా? సీతాలు భర్త చదువు సంస్కారం లేని వాడనుకుందాం. కాని చదువు సంస్కారం వున్న పురుషులు ఆధునికతపట్ల మోజు చూపే భర్తలుకూడా భార్య వేషభాషల వరకే ఆధునికత చూపడం యిష్టం తప్ప ఆమె మరో పురుషునితో మాట్లాడితే సహించలేరు. వారు ఇతర స్త్రీలతో చనువుగా మాట్లాడవచ్చనీ భార్య ఏ పురుషునితోనైనా కాస్త చనువుగా మాట్లాడితే శంకించి, అనుమానాలతో ఆమెని రకరకాలుగా హింసిస్తుంటారు. ఇదంతా ఎందుకుజరుగుతుంది. వివాహ వ్యవస్థలో భార్య, భర్త ఒకరికొకరు నీతికి నిజాయితీలకి కట్టుబడి వుండాలన్నది నిజమే- శీలం కోల్పోయిన స్త్రీని శిక్షించే హక్కు భర్తకి వున్నటే పవిత్రంగా లేని భర్తని నిలేసి అడిగే హక్కు భార్యకీ వుండాలి. భార్య భర్తపట్ల విధేయురాలై వున్నా, పవిత్రంగా వున్నా ఏ ఖర్మవశానో బలాత్కారంగా ఆమెని ఎవరో మానభంగం చేసినా ఆ తప్పు స్త్రీదే నన్నట్టు పురుషుడు ఆ స్త్రీని ఏలుకోడానికి యిష్టపడడు. ఆమె మనసు పవిత్రంగా వున్నా ఆమె ప్రమేయం లేకుండా శరీరం అపవిత్రమైనదని ఆమెతో కాపురం కొనసాగించడానికి ఏ పురుషుడూ యిష్టపడడు. ఆమెకి ఏ ప్రమాదంలోనో ఏ కాలో, చెయ్యో విరిగితే బాగుచేయించుకోడం లేదా? శరీరంలో ఏ భాగానికైనా ప్రమాదం జరిగితే లేని అభ్యంతరం ఒక్క మానం పోగొట్టుకుంటేనే అపవిత్రురాలవుతుందా? పవిత్రత మనసుకే కాని శరీరానికి కాదన్నది ఎందుకు గుర్తించరు? పురుషుని ఈ ఆలోచన ఎన్ని యుగాలు గడిచినా ఎందుకు మారదు? శీలం స్త్రీ పురుషులిద్దరికీ సమానమైనదవి ఎందుకు యీ పురుషసమాజంలో గుర్తించబడడంలేదు—యుగాల క్రితం రాసిన, యీ పురాణ కథలలో రాసిన నీతి సూత్రాన్ని తిరిగి రాయాల్సిన పనికి మన ప్రభుత్వం ఎందుకు పూనుకోదు, దారి తప్పిన, శీలం పోగొట్టుకున్న పురుషుడూ శిక్షార్హుడే అని రూలు వుంటే యీ పురుషులు స్త్రీలని పదే పదే అనుమానించి శిక్షించేందుకు భయపడతారు." కోర్టులో మళ్ళీ చప్పట్లు మ్రోగాయి...."మైలార్డ్.... నేను ఎన్నిగంటలు వాదించినా ఎంత చెప్పినా స్త్రీకి ఆనాడు, ఈనాడు అన్యాయం జరుగుతూనే వుంది. నీతిసూత్రాలు మార్చి వేసేహక్కు నాకులేదు. కాని సీతాలుకి న్యాయం జరిగేట్లు చూడడం నావిధి సీతాలు నిర్దోషి ఆమె భర్త ఆమెని శంకించి అమానుషంగా శిక్షించాల్సినంత పాపం ఆమె చెయ్యలేదు. పెళ్ళికి ముందు బావపట్ల అభిమానం పెంచుకోడం, పెళ్ళయ్యాక బావతో మాట్లాడడం మాత్రమే ఆమె తప్పయితే, దానికింత శిక్ష విధించిన రాఘవులు క్షమార్హుడు కాడు- మిలార్డ్.... సీతాలు పవిత్రత గురించి కోర్టువారు నమ్మడానికి ఒక్క సాక్ష్యంమాత్రం చూపుతున్నాను. సీతాలు శీల పరీక్షకోసం కుంపట్లో చెయ్యి పెట్టినరోజు రాములు సీతాలుని కలువనే లేదు- మరో టాక్సీవాడిచేత డబ్బు, బిస్కట్లు పంపాడు. దానికి సాక్షిగా అదే సమయంలో టాక్సీ ప్రమాదంలో రాములు చావు బతుకుల్లో ఆస్పత్రిలో వున్నాడు. భార్య రాములుని కల్సుకుందన్నది రాఘవులి అపోహ. నిజం తెల్సుకోకుండా సీతాలుని యింత అమానుషంగా శిక్షించిన రాఘవులిని కోర్టువారు శిక్షించి సీతాలుకి న్యాయం చేకూర్చాలని. యీ విధంగా భార్యలని అపోహలతో హింసించే భర్తలకి యీ కేసు గుణపాఠం అయ్యే రీతిని రాఘవులికి శిక్ష వేయాలని కోరుతూ యింతటితో ముగిస్తున్నాను...." అనసూయ వాదంపూర్తి చేసి కూర్చుంది.

కేసు ఆఖర్న రాఘవులికి ఆర్నెల్లు కఠిన శిక్ష పడింది.

* * *

ఏడాది తరువాత సీతాలు రాఘవుల్ని వదిలి, రాముల్ని పెళ్ళి చేసుకుంది, రాఘవులు ఆ వూరు వదిలి ఎటు వెళ్ళాడో ఎవరికీ తెలీదు. ●

---

నీ మిత్రుని గురించి ఎప్పుడూ మంచే మాట్లాడు కానీ, నీ శత్రువు ప్రసక్తి వచ్చినపుడు మాత్రం ఏమీ మాట్లాడకు

—రష్యన్ సామెత

ఎప్పుడూ తాగే వాళ్ళు రుచిని గురించి పట్టించుకోరు. అలాగే ఎప్పుడూ మాట్లాడే వాళ్ళు అసలు ఆలోచించరు.

మేథ్యూ ప్రైయర్

---

## ఏడుకొండలవాడా!

"అమ్మా! గుడ్డోన్ని!!"
వెళ్ళిరా!!
"తల్లీ! కుంటోన్ని!!
పొయ్యిరా!
"మహా తల్లీ! ముసలోన్ని!"
ఫో! ఫో!!!
"ఏడుకొండలవాడా!
వెంకటరమణా!!"
వస్తున్నా వుండు!

—బోయ జంగయ్య

---

